తారాబలం-చంద్రబలం

20-9-1959 మొదలు 26-9-1959 వరకు

గ్రహస్థితి

సింహంలో శుక్రుడు; కన్యలో రవి, కుజ, బుధ, రాహువులు వృశ్చికంలో సూర్యుడు; ధనుస్సులో శని; మీనంలో కేతువు; మేష, వృషభ, మిథునాలలో చంద్రుడు—

బంగారు ధర 22 వ తేదీ తరువాత కొద్దిగా తగ్గుతుంది.

వేరుశనగనూనె, నూనె ధరలు 22, 23, 24 తేదీలలో పెరుగుతవి.

మేషం

ఈవారం మనస్సుకు ప్రశాంతత తక్కువ. ఏ ఆలోచన చేసినా, వెంటనే దానికి విఘ్నాలు, విఘాతాలు ఎదురవుతవి. అడుగు ముందుకు సాగదు. ఈ సమయంలో, మీకు సహాయం చేయటానికి ముందుకు వచ్చినవారు కూడా, మీతోబాటు చికాకులో పడతారు. ఆరోగ్యం పరిగా ఉండదు. పిల్లల ఆరోగ్యం విషయంకూడా అశాంతిని కలిగిస్తుంది. ప్రయాణ సందర్భాలలో తగాదాలు, వస్తువులు పోవటం జరుగుతుంది. వృత్తి, వుద్యోగాలలో అకారణంగా తగాదాలు వస్తవి. మొత్తముమీద జాగ్రత్తగా ఉండవలసిన కాలం. 24, 25 తేదీలలో ధనాదాయం, బంధుమిత్రుల సమావేశం, నౌకర్ల వల్ల శ్రమ.

వృషభం

గ్రహబలం గతవారంకన్నా ఈవారం ప్రోత్సాహకరంగా ఉంటుంది. గత నాలుగైదు వారాలలో ఎంత ప్రయత్నించినా ఒక దారికి రాక మొండిగా నిలిచిపోయిన ప్రయత్నాలు కొన్ని యిప్పుడు ఒక్కసారిగా, కార్యరూపం పొందే వీలు కలుగుతుంది. ప్రయాణాలు సుఖంగా సాగుతవి. ఈవారం డబ్బు పరిస్థితి గత వారాలలోకన్నా బాగుండినప్పటికీ, ప్రస్తుతం మీరు పైనవేసుకొన్న ప్రయత్నాలను అన్నిటినీ సక్రమంగా నెరవేర్చటానికి సరిపోదు. అందువల్ల డబ్బునుగురించి చికాకుపడటం జరుగుతుంది. పిల్లల శుభకార్యాలు కలిసి వస్తవి వృత్తిలోగౌరవ వృద్ధి కనబడుతుది 20, 21 తేదీలలోదండుగ ఖర్చులు, ప్రయోజనం లేని త్రిప్పుట.

మిథునం

ఈవారం మీకు విశ్రాంతి తక్కువ కావటంవల్ల, అనారోగ్యం చేస్తుంది. స్త్రీరాస్తి మీద డబ్బు పెద్దమొత్తాలుగా ఖర్చుపెట్టుతారు. మీ చేతిలో ఎంతడబ్బు ఉన్నా, ఎందరు ఆప్తులు ఉన్నా, భోజన, నిద్రాది సౌకర్యాలు సరిగా అమరవు. చుట్టాల రాకపోకల తాకిడి యెక్కువ. వృత్తి, వ్యాపారాలలో భాగస్తులవలె ఉన్నవారి వల్ల చిక్కులు, ధనహాని రాగల సూచనలున్నవి. కాబట్టి జాగ్రత్తగా ఉండండి. మీరు యిప్పుడున్న స్థితినుంచి, పైమెట్టుకు ఎక్కటానికి యిప్పుడు సాధ్యంకాదు. ఆ విషయమై నిరాశ, నిస్పృహ పొందవద్దు. కొద్దికాలం తరువాత అది సాధ్యం అవుతుంది. 22, 23 తేదీలలో కుటుంబంలో చికాకులు, ధనవ్యయం.

కర్కాటకం

డబ్బు, వ్యవహార విషయంలో ఈవారం బాగా అనుకూలంగా ఉంటుంది. ప్రయత్నానికి మించిన లాభం పొందగలుగుతారు. దైవానుకూలత యెక్కువగా ఉంటుంది. మీకు స్నేహితులు చాలామంది ఏర్పడతారు. మీ మాటను పదిమంది మన్నిస్తారు. అధికారవర్గంవల్ల వ్యవహార సందర్భాలలో సహాయం లభిస్తుంది. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొనండి. వారం ప్రారంభంలో పుణ్యక్షేత్రాలకు పోవటం జరుగుతుంది. స్త్రీరాస్తి అభివృద్ధిచేసే ఆలోచనలు ఈవారం ఫలిస్తవి. వృత్తి ఉద్యోగాలలో సుఖవంతమయిన మార్పులు వస్తవి. 25, 26 తేదీలలో స్వజనంతో అశాంతి, ధనవ్యయం.

సింహం

ఈవారం గ్రహాలు చాలా అనుకూలంగా ఉంటవి. కాలం సుఖంగా గడిచిపోతుంది. డబ్బు ఉన్నదా, లేదా అనే ప్రశ్న తలయెత్తదు. ప్రారంభించిన ప్రతిప్రయత్నం, మొండి పడకుండా నెరవేరిపోతూ ఉంటుంది. వ్యవహార రంగంలో మాట చలామణీ బాగుంటుంది. కుటుంబంలో ఆత్మీయుల అనారోగ్యపు ఉద్రేకాలు కొద్దిగా చికాకు పెట్టుతవి. ఈ వారం మీరు పెట్టుకొనే దూరపు ప్రయాణాలు సరిగా సాగవు. విద్యా విజ్ఞానాలు గల వ్యక్తుల సహవాసం లభిస్తుంది. నిండులు, విశ్రాంతి బాగా లభిస్తవి. 23, 24 తేదీలలో త్యాగం, గౌరవం, నూతన స్నేహాలు.

కన్య

అన్ని హంగులు ఉండిస్తే కాలం చాలా అసంతృప్తితో గడుస్తుంది. కొందరు వ్యక్తులు మీచుట్టూచేరి, మీకున్న అవకాశాలతో మీరు సుఖపడటానికి వీలులేకుండా ఉండేటట్లు చిక్కులుపడేదిస్తారు. దీనినిగురించి మీరు విచారపడటానికికూడా అవకాశం కనబడదు. కుటుంబంలో ఖర్చులు పెరుగుతవి. ప్రయాణాలు ఎక్కువ. స్త్రీరాస్తి మీద డబ్బు యెక్కువగా వినియోగిస్తారు. వృత్తి, వ్యాపారాలలోకి కొత్త వ్యక్తులు చేరి, చిక్కులు తెస్తారు. జాగ్రత్తగా ఉండండి. 25, 26 తేదీలలో రాబడికి అడ్డంకులు, బంధువులతో వివాదాలు, అనారోగ్యం.

తుల

ఈవారం మీరు, ఎంతో నిబ్బరంతో గడపవలసి వుంటుంది. యీవారం పెద్దమొత్తాలుగా చాలాడబ్బు ఖర్చుపెట్టవలసి యస్తుంది. ఎంత డబ్బు చేతిలోకి వచ్చినా చాలదు. త్రిప్పుట ఎక్కువ. కొన్ని సమయాలలో ప్రారంభించిన ప్రయత్నాలను పూర్తిగా గట్టెక్కించకుండా మధ్యలో వదలివేయటం మంచిదేమోననే అభిప్రాయానికి రావటంకూడా జరుగుతుంది. కానీ యీ చిక్కు పరిస్థితి ఎక్కువ కాలం నిలిచి ఉండదు. తొందరతోనే, అనుకూల గ్రహబలం ఏర్పడుతుంది. అందువల్ల మీరు తొందరపాటు నిర్ణయాలకు రావద్దు. 24, 25, 26 తేదీలలో శుభవార్తలు, ప్రయాణాలు, డబ్బురాబడి.

వృశ్చికం

గౌరవ మర్యాదలు, డబ్బు బాగానే ఉంటవికాని, సుఖం, శాంతి కనబడవు. "అంగట్లో అన్నీ ఉన్నా, అల్లుడినోట్లో శని" అనేటట్లుగా రోజులు గడుస్తూంటవి. వ్యవహారరంగంలో యీవారం బాగా విజయవంతంగా ఉంటుంది. దూర నగరాలలోఉండే ఆప్తులవద్దనుంచి, మీ మనస్సుకు శాంతి, సంతోషం లభించే వార్తలు వస్తవి. అధికారవర్గంలో గౌరవం పెరుగుతుంది. ఈ సమయంలో ప్రారంభించిన ప్రతి ప్రయత్నమూ చక్కగా ఫలించుతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో సుఖము, మర్యాద యెక్కువ అవుతవి. వీనితో పాటు డబ్బు పెంపుదలకూడా కనబడుతుంది. 20, 21 తేదీలలో కారణంలేనిచిక్కులు, దండుగ ఖర్చులు, నిలకడలేని ఆలోచనలు.

ధనుస్సు

ఇది కొన్నివిధాల పరీక్షాకాలం. మీరు యీసమయంలో స్నేహితులనుగూర్చి నమ్ముకొనకపోయినా, ఏదాఖ్యతా పైనపెట్టుకోవద్దు. మీ ఆప్తులు మీచిక్కులను కష్టాలను చూస్తూఉన్నా, మీకు రవ్వంత సహాయం చేయరు. మీరు ఒంటరివారనే, మీప్రయత్నాలను, ముందుకు సాగించుకోవాలి. దేవుని దయవలన మీరు అవజయం పొందరు. అనుకూలమయిన డబ్బు మొదలయిన పరికరాలు లభిస్తూఉంటవి. సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. ఆడంబరపు ఖర్చులు కొన్ని భరించవలసి వస్తుంది. శుభకార్యాలు, దైవకార్యాలు జరుపుతారు. సుఖం తక్కువ. వృత్తిలో మంచి మార్పులు వస్తవి. 20, 21 తేదీలలో మానసిక అనారోగ్యం, ప్రయాణాలు.

మకరం

ఇది చాలా యోగవంతమయిన కాలం. కొన్ని వారాలనుంచి — నెలలనుంచీ, — మీరు వ్యవహారరంగంలో చేస్తున్న యుద్ధం యిప్పుడు విజయవంతంగా పూర్తి అవుతుంది. డబ్బు విషయంలో బాగా తృప్తికరమయిన మార్పులు వస్తవి. మిత్రులు, బంధువులు మీకు అనేక విధాల సహాయం చేస్తారు. అధికారులవల్ల అనుకూలత యెక్కువ. ఉత్సాహం, సంతోషాలతో అతిముఖ్యమైన ప్రయాణాలు చేస్తారు. శరీర సుఖం తక్కువ. ప్రతి నిమిషము, భవిష్యత్తును గురించి అనుమానాలు తలయెత్తుతూ ఉండటము, ఆ అనుమానాలు వాటంతట అవే, సహేతుకంగా తీరిపోతూ ఉండటమూ జరుగుతూ ఉంటుంది. వృత్తిలో ఆడుగు ముందుకు సాగుతుంది. 22, 23 తేదీలలో వ్యవహార అనుకూలత, విందులు, ధనాదాయం.

కుంభం

ఇది విజయవంతమయిన కాలమేగాని, సుఖమూ, శాంతి ఉండవు. ప్రయాణాలు ఎక్కువ 'చంకలో బిడ్డను పెట్టుకొని, ఊరంతా వెదికినట్లుగా' దగ్గరఉన్న కార్యసాధన సంపత్తిని తెలుసుకోలేక, అవస్థపడి, చివరకు, రహస్యం తెలుసుకొని, ప్రయత్నాలను పూర్తి చేసుకొనగలుగుతారు. ఇది యీసమయపు ప్రత్యేకత. ప్రతి క్షణము డబ్బుచిక్కు ఎదురవుతూ, వెంటనే తొలగిపోతూ ఉంటుంది. గౌరవ ప్రతిష్టలు వృద్ధిఅవుతవి. వృత్తి, వ్యాపారాల విషయంలో యీవారం ప్రోత్సాహవంతంగానే ఉంటుంది. రాబోయేవారం కొన్ని కొత్తమార్పులు కనబడుతవి. 20, 21 తేదీలలో కాళ్ళలో గాయాలు, అనవసరమయిన ఖర్చులు.

మీనం

చిక్కులు తొలగిపోయి, ప్రశాంతత ఏర్పడుతుంది. స్వశక్తితో కీర్తి, ధనం సంపాదించు కొనగలుగుతారు. దూరమందున్నమిత్రుల స్నేహితులవద్దనుంచి, సంతోషకరమయిన వార్తలు వస్తవి. వ్యవహార రంగంలో గతవారంకన్నా, యీవారం అనుకూలసూచనలు కొన్ని కనబడుతవి. డబ్బు రాబడికూడా, యీవారం తృప్తికరంగా ఉంటుంది. పదిమందికి ఉపకారం చేస్తారు. దోర్బుతో నిజయం సాధించుకొనగలుగుతారు. పిల్లల శుభకార్యాల విషయంలో ఒక నిర్ణయం తీసుకు. వృత్తి ఉద్యోగాలలో శ్రమ యెక్కువ అయినా, తగిన లాభంఉంటుంది. 25, 26 తేదీలలో బంధు, మిత్ర సమావేశం, విందులు.

శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147—11డి, బాలాజీనగర్, మద్రాసు—14.

సెప్టెంబర్ 15 న ఢిల్లీలో ప్రప్రథమ టెలివిజన్ కార్యక్రమం ఆలిండియా రేడియో చరిత్రలో గణనీయమైన గొప్ప అభివృద్ధి టెలివిజన్ కళాకారులు రంగస్థలంపై ఫొటో తీయబడుతున్న దృశ్యం.



టెలివిజన్‌కు సంబంధించిన రేడియో కంట్రోలు గదిలో తమ కర్తవ్యనిర్వహణలో నిమగ్నులైవున్న ఇద్దరు ఆపరేటర్లు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య విశిష్టత

"ప్రభుత్వ వ్యవస్థలన్నిటిలోకి ప్రజాస్వామ్యపద్ధతి వ్యవస్థ ఎంతో కఠినమైనది. కాని స్వతంత్రులైన స్త్రీ పురుషులకు యోగ్యమైనటువంటి ఒకే ఒక వ్యవస్థ ఇదేనని నా అభిప్రాయం."

—లార్డ్ అట్లీ

పార్లమెంటరీ ప్రజాస్వామ్యలక్ష్యం ఏమిటంటే ప్రజలు వెలిబుచ్చే అభిప్రాయాలకు సార్థకత ఉండటం" అని కామన్సు సభలో ప్రతిపక్ష నాయకుడైన శ్రీ సి. ఆర్. అట్లీ 1953 జనవరి 7న రంగూన్ సిటీహాలులో ఒక బహిరంగసభయందు ప్రసంగిస్తూ చెప్పారు. ఆ సందర్భంలో శ్రీ అట్లీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పనిచేయటం మీద ప్రసంగం చేశారు. "ప్రభుత్వ వ్యవస్థ లన్నిటిలోకీ ప్రజాస్వామ్య పద్ధతి వ్యవస్థ ఎంతో కటినమైనది. కాని స్వతంత్రులైన స్త్రీ, పురుషులకు యోగ్యమైనటువంటి ఒకే ఒక వ్యవస్థ ఇదేనని నా అభిప్రాయం" అని ఆయన అన్నారు.

"నేను ఈరోజున మీకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పనిచేయటంమీద ప్రసంగించుదామనుకొంటున్నాను. ఈ ప్రసంగం నాకున్న అనుభవాన్నుబట్టే ఉండటం సహజం. ఈ సంవత్సరంతో నేను పార్లమెంటు సభ్యుడుగా 30 సంవత్సరాలు పూర్తిచేశాను. ఇందులో 13 సంవత్సరాలు ప్రభుత్వంలోనూ, 10 సంవత్సరాలు ప్రతిపక్షంలోనూ ఉన్నాను.

"బ్రిటిష్ రాజ్యాంగాన్ని గురించినదంతా మీరు పుస్తకాలనుంచి తెలిసికోవచ్చు. కాని అది ఎట్లా పనిచేస్తున్నదో, ఎందుకని పనిచేస్తున్నదో అని మీకు చెప్పగ. మా బ్రిటిష్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనేక వేర్వేరురకాల ప్రజాస్వామ్యాలలో ఒకటి మాత్రమే. అంటే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఇది ఒక్కటేనని నేను చెప్పటం లేదు. అయితే, కేవలం సిద్ధాంత పరిజ్ఞానం మాత్రమేవున్న ఇతరదేశాల ప్రజాస్వామ్యాలను గురించి నేను మాట్లాడటం భావ్యం కాదు. అందుచేత నాకు బాగా అనుభవమై యున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని గురించే నేను ఇప్పుడు మాట్లాడుతాను.

"నా ఉద్దేశంలో ప్రజాస్వామ్యానికి ఒక నిర్ణీత పద్ధతి అంటూ ఏమీలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ అనేది మార్కెట్టుకువెళ్ళి 'రెడీ మేడ్' దుస్తులుమాదిరిగా తెచ్చుకోటానికి వీలైనటువంటిది కాదు. అట్లాగనక తెచ్చుకుంటే అది బహుశా మీకుసరిపోకపోవచ్చును. మా ప్రజాస్వామ్య వ్యవస్థ అనేకశతాబ్దాల పోకిరానుభవం ఉపయోగంనుంచి రూపొందించబడింది. ఇది ఎక్కువగా కటిన సిద్ధాంతాలలో బిగించబడినట్లు వంటిది కాదు. ప్రతిపరిస్థితికి సర్దుబాటుచాగల సౌలభ్యగుణం దీనిలో వుంది. అయితే, దీని లక్ష్య మేమిటి?

"పార్లమెంటరీ ప్రజాస్వామ్యం యొక్కలక్ష్యమేమిటంటే, ప్రజలు వెలిబుచ్చే అభిప్రాయాలకు సార్థకత ఉండటం. దీనిలో ఒక స్వతంత్ర దేశంలో ప్రధానమైన ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? అనేప్రశ్న ఉత్పన్నమవుతుంది. ప్రభుత్వం తన పరిపాలనా కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించగలుగుతూ, అల్పసంఖ్యాకులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చటానికీ, సంఘటనగతిపై తమ ప్రభావం ఉండేట్లు చేయటానికీ అవకాశం ఉండే వ్యవస్థనే ఎవరైనా కోరేది. అది ఎంతో కటినమైన సమస్య. నేను ఇప్పుడు మీ అందరికీ గుర్తుచేయదలుచుకొన్న దేమటంటే, ప్రభుత్వ వ్యవస్థలన్నిటిలోకీ ప్రజాస్వామ్య పద్ధతి వ్యవస్థ ఎంతో కటినమైనది. కాని స్వతంత్రులైన స్త్రీ పురుషులకు యోగ్యమైనటువంటి ఒకే ఒక వ్యవస్థ యిదే నని అనుకొంటాను. మా వ్యవస్థ పనిచేయటానికి ఒకేఒక కారణం ఉంది. అది పనిచెయ్యాలని మేము వాంఛించటమే ఆ కారణం.

ఈ సందర్భంలో నాకు చాలా సంవత్సరాల క్రిందటి ఒక విషయం జ్ఞాపకాని కొస్తున్నది. భారతదేశానికై ఒక రాజ్యాంగం ముసాయిదాను పరిశీలించుతున్న ప్రభుత్వసభ, కామన్సుసభలకు చెందిన ఒక జాయింటు కమిటీలో నేనుకూడా పాల్గొంటున్నాను. మనం తీసికొని వస్తున్న ప్రతి పాదనలలో అనేక బలహీనమైన అంశా లున్నాయి వీటితో రాజ్యాంగం భగ్నమవుతుంది" అని ఒక ప్రభుపు అన్నాడు. మనం కావాలనుకొన్నట్లయితే మన రాజ్యాంగంకూడా ఈ బలహీనమైన అంశాలకే భగ్నమవుతుందనే విషయాన్ని ఆ ప్రభుపు గ్రహించటం మంచిదని నేను అన్నాను. అయితే, మా రాజ్యాంగం భగ్నంకావటానికి మేము అంగీకరించము. అదీ అసలు సంగతి. అయితే ప్రజాస్వామ్య వ్యవస్థలో మైనారిటీలపట్ల సహనంతో ఉండటమనేది వుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షానికి ధారాళమైన న్యాయమైన అవకాశం ఉండటం చాలా ముఖ్యమని నేను గట్టిగా భావిస్తాను. ప్రతిపక్షం లేనిచోట ప్రజాస్వామ్యం అసలు నిజమైన ప్రజాస్వామ్యమైనా కాదు, లేదా జబ్బుస్థితిలోవున్న ప్రజాస్వామ్య మవుతుంది.

"యుద్ధకాలంలో మాకు ఒక విచిత్రమైన సమస్య తటస్థపడింది. ఆ సమయంలో బ్రిటన్‌లోని ముఖ్యమైన మూడుపార్టీలతోనూ మేము ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాము. అయితే, మా పార్లమెంటు వ్యవస్థను ఎట్లా తయారుచేశామంటే, ప్రతిపక్షం లేకుండా అదానని చేయదు. అందుచేత మా సహచరు డొకాడు నిజానికి అతడు ప్రభుత్వాన్ని బలపరిచేవా డైనప్పటికీ, ప్రతిపక్షంలో వోటుచేసి, సభాకార్యక్రమం కొనసాగేట్టు చేశాడు. అంటే, సద్భావము, సాంప్రదాయాలను రక్షించుకోవటం అవసరమని ఇది చూపుతుంది.

"ఈ సమస్యాన్ని గురించి మీద్దాం. మొట్టమొదట ప్రాతినిధ్య సమస్యతుంది. మేము క్రమశిక్షణ చెయ్యము. జట్టుకువోటుచేస్తాము. ఈ విధంగా మేము ఎప్పుడూ రెండు పార్టీలు ఉండేటట్టు చూస్తాము. అది క్రికెట్ ఆట అయినా, గుర్రపుపందెమా లైనా మరే ఇతర పోటీ అయినా సరే ఒకే ఒకపక్షం ఉండేచోట నిజమైన ఆట ఉంటుందని మేము నమ్మము.

"ఒకే అభ్యర్థితో ఎన్నికలు జరిపే నియోజకవర్గాలలో వాటుగల నియంత్రుత్వదేశాలకీ, మాకు ఉన్న తేడా ఏమిటో ఇది వివరించుతుంది. ఆ పద్ధతి మంచిదని నేను అనుకోను. ఎన్నికలు స్వేచ్ఛగా వుండాలి. అటువంటి ఎన్నికలలో ఏదో ఒక పక్షానికి మెజారిటీ రావాలని ఆశించటం సహజం. అనేక సంవత్సరాలుగా మా పార్లమెంటులో ఏదో ఒక పక్షానికి మెజారిటీ లభించుతూవున్నది. ఇది మా అదృష్టమని చెప్పవచ్చు. ఏ పక్షానికీ మెజారిటీ లేకుండా పార్లమెంటులో అనేక పక్షాలుండటం నాకు నచ్చదు. అప్పుడు ఏర్పడే ప్రభుత్వం ప్రజలచే ఏర్పాటైనదే కాకుండా పార్లమెంటులోని లేదా, లెజిస్లేటివ్ అసెంబ్లీలోని పార్టీలచే ఏర్పాటు చేయబడినదవుతుంది. అందుచేత మా ప్రజాస్వామ్య వ్యవస్థ ఎక్కువ తక్కువకాకతమైన దైనప్పటికీ, అది బాగానే పనిచేస్తుంది.

అసాధారణమైన సంస్థ

"మాకు కామన్సు సభలో సార్థకమైన అధికారం ఉంది. అనేక సంవత్సరాల పోరాటం ఫలితంగా ఇది లభించింది. పూర్తిగా నేరు మాత్రం ఎట్లా ఉపయోగించాలో దానికి తెలియదు. మొదట ప్రాతినిధ్య సమస్యతుంది. మేము క్రమశిక్షణ చెయ్యము. జట్టుకువోటుచేస్తాము. ఈ విధంగా మేము ఎప్పుడూ రెండు పార్టీలు ఉండేటట్టు చూస్తాము. అది క్రికెట్ ఆట అయినా, గుర్రపుపందెమా లైనా మరే ఇతర పోటీ అయినా సరే ఒకే ఒకపక్షం ఉండేచోట నిజమైన ఆట ఉంటుందని మేము నమ్మము.

"ఒకే అభ్యర్థితో ఎన్నికలు జరిపే నియోజకవర్గాలలో వాటుగల నియంత్రుత్వదేశాలకీ, మాకు ఉన్న తేడా ఏమిటో ఇది వివరించుతుంది. ఆ పద్ధతి మంచిదని నేను అనుకోను. ఎన్నికలు స్వేచ్ఛగా వుండాలి. అటువంటి ఎన్నికలలో ఏదో ఒక పక్షానికి మెజారిటీ రావాలని ఆశించటం సహజం. అనేక సంవత్సరాలుగా మా పార్లమెంటులో ఏదో ఒక పక్షానికి మెజారిటీ లభించుతూవున్నది. ఇది మా అదృష్టమని చెప్పవచ్చు. ఏ పక్షానికీ మెజారిటీ లేకుండా పార్లమెంటులో అనేక పక్షాలుండటం నాకు నచ్చదు. అప్పుడు ఏర్పడే ప్రభుత్వం ప్రజలచే ఏర్పాటైనదే కాకుండా పార్లమెంటులోని లేదా, లెజిస్లేటివ్ అసెంబ్లీలోని పార్టీలచే ఏర్పాటు చేయబడినదవుతుంది. అందుచేత మా ప్రజాస్వామ్య వ్యవస్థ ఎక్కువ తక్కువకాకతమైన దైనప్పటికీ, అది బాగానే పనిచేస్తుంది.

అసాధారణమైన సంస్థ

"మాకు కామన్సు సభలో సార్థకమైన అధికారం ఉంది. అనేక సంవత్సరాల పోరాటం ఫలితంగా ఇది లభించింది. పూర్తిగా నేరు మాత్రం ఎట్లా ఉపయోగించాలో దానికి తెలియదు."

భారత ఛాయాచిత్ర ప్రదర్శనం

విజయవాడ, సెప్టెంబరు 18:—

విజయవాడ కెమెరా క్లబ్ వర్కింగు కమిటీ సమావేశమై వారు మూడవ అఖిల భారత ఛాయా చిత్ర ప్రదర్శనమును వచ్చే అక్టోబరు నెలలో జరుపుటకు నిశ్చయించినారు. రిపబ్లిక్ ఇండియాలోని ఫొటోగ్రాఫర్లు దీనికి తమ ఎంట్రీలను పంపవచ్చును. కమిటీవారు తమ సమావేశములో ప్రతి సంవత్సరము వలెనే పెక్కు బహుమతు లిచ్చుటకును ఆఖరుతేదీ అక్టోబరు 22 వ తేదీగాను నిర్ణయించిరి. మిగత వివరములు కార్యదర్శికి వ్రాసిన తెలుపగలరని శ్రీ వి. ఆర్. ఆర్. శాస్త్రి వ్రాస్తున్నారు.

బాపట్ల మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలు

బాపట్ల, సెప్టెంబరు 16 :—

బాపట్ల మునిసిపాలిటీ ఎన్నికల్లో నామినేషన్‌ల ఉపసంహరణకు ఆఖరుతేదీ 15 వ తేదీ. 1 వ వార్డునుండి శ్రీ గోపాళం శ్రీరాములు గారు, 9వ వార్డునుండి శ్రీ యడవల్లి సూర్యనారాయణగారు 15వ వార్డునుండి శ్రీ కాకు మాను భావనారాయణగారు పోటీలేకుండా ఎన్నిక అయినారు.

మీద స్థాపించబడిన ప్రభువులసభ మాకిప్పటికీ ఉన్నదంటే మీకు వింతగా వుండవచ్చు. ఇందులో సుమారు 800 మంది సభ్యు లున్నారు. వీరందరూ గనక హోజరు కావటానికి వస్తే, ఏమి అవుతుందో ఎవ్వరికి తెలియదు. అయితే ఇప్పటివరకు నారెప్పుడూ అట్లాచెయ్యలేదు. ప్రభువులసభ ఒక అసాధారణమైన సంస్థ అనీ, సభ్యులు గైరుహోజరు కావటంమీదే దాని సార్థకత ఆధారపడియున్నదనేకేకసంస్థ ఇదిఅనీ ఇటీవల ఒక ప్రభువు చెప్పియున్నాడు. దాదాపు ఐదారువందల మంది సభ్యులు గైరుహోజరు కాకపోయినట్లయితే, అది పనిచేయదు. ఇప్పుడు దానికి పెద్దగా అధికార మేమీ లేదు. మేము ప్రభుత్వంలో వుండగా, దానికున్న అధికారంలో కొంత తీసివేశాము. అయితే, అసభకు కొంత విలంబనంచేసే శక్తి వుంది. కాని అసలు అధికారం కామన్సుసభలో ఉంది. కామన్సుసభ పార్టీపద్ధతిమీద పని చేస్తుంది.

"పార్టీపద్ధతి ఎంతో రుచ్యార్థమైనదనిపి భావించే సిద్ధాంతనేత్రలను గురించి నాకు తెలుసును. ఒకవ్యక్తి తన నమ్మకాలకు వ్యతిరేకంగా వోటువేస్తాడని వీరివాదన. అయితే, ఏ సమస్యనైనా సరే సభ్యుడు తనిర్ణయంమీద ఎప్పుడూ సమతూకాన్ని ఉంచుకోవటం అవసరం. ఈ ప్రతిపాదనతో నాకు ఎంతో నమ్మకం ఉంది. అయితే మాటువరునకు లేబర్ ప్రభుత్వాన్ని అధికారంలో ఉంచటం మంచిదని నేను యింతకంటే ఎక్కువ బలంగా నమ్ముతున్నాను. అందుచేత ఏదో ఒకదానికి వోటువేసి నేనుకోరుకున్న ప్రభుత్వాన్ని పడగొట్టటం మంచిదికాదు" అని ఆసభ్యుడు తనకు తాను చెప్పుకోనవచ్చును. సర్వతోసానంగా మా బ్రిటిష్‌వ్యవస్థలో వోటు వేసేది పార్టీలకు. ఎందుచేతనంటే, అవి సర్వసాధారణంగా, ప్రజలందరి అభిప్రాయాలను వెలిబుచ్చుతూంటాయి. దీనికి ఎంతో ముఖ్యమైన ప్రభావంఉంది. ఎట్లాగంటే, అధికారంలోకి రావటానికి ఆశించే ఒక సుసంఘటితమైన పక్షంగా కామన్సుసభలో ప్రతిపక్షం ఉన్నప్పుడు అది బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అవుతుంది.

"మాపార్టీ మిక్కిలిబాధ్యతాయుతంగా పుంటున్నదోజులలో నేను లండనులో వున్నాను. ఎందుచేతనంటే, అప్పుడు మా సభ్యులు పార్లమెంటులో 30 మంది మాత్రమే ఉన్నారు. వార్షిక సభలలో ప్రసంగాన్నంతటినీ పరమ్మతు చేయటానికి ప్రయత్నించే ప్రజామండలైన తీర్మానాలు చేస్తూవుండేవాళ్ళం. ఆ రోజులలో మేము వాగ్దానం చేసినటువంటి వాటిని అమలు జరుపవలసినంత మమ్మల్ని అడిగే అవకాశమేమీ పెద్దగా లేదు. కాని కాలం గడుస్తున్నకొలదీ, అధికారాన్ని పొందుతున్నప్పుడు మీరుపురితో బాధ్యతతో ఉంటారు. కొన్నిపార్లమెంటులలో ఒకగొప్ప పక్షం ప్రలిసంవత్సరంలధికారం నిరాకరింప బడినవిషాద సంఘటనలనేకం నేనుచూచాను. అటువంటిపరిస్థితిలో వారు ఎప్పుడుకూడా బాధ్యతతో వ్యవహరించలేరు. అటువంటిపక్షం అకస్మాత్తుగా అధికారంలోకి వచ్చినప్పుడు ఆ అధికారాన్ని సార్థకతతో ఎట్లా ఉపయోగించాలో దానికి తెలియదు."

రచన:

కుమారి ఆదుర్తి బాల

చిన్నకథ: చైత్రపౌర్ణమి

ఆ వాకపర్ణశాల. దానిచుట్టూ వివిధ జాతులకీ చెందిన పువ్వుల మొక్కలున్నాయి. అప్పుడే పర్ణశాలనుంచి బైటికివచ్చాడు జీవానందస్వామి. ఆరోజు చైత్రపౌర్ణమి. నెత్తిన విరబూసిన మల్లెపందిరిలా ఉంది. జీవానందస్వామి చుట్టూ కలయచూచాడు. మల్లె, జాజి, సంపంగి, సుందార, గన్నేరు, నిత్యమల్లె మొదలుగాగల పువ్వులచెట్లతో ఆ ప్రదేశమంతా నిండివుంది. అదంతా స్వామిభక్తి ఫలితమే. ఆయన చేతులతో పెంచినదే ఆతోట. సుందరప్రకృతి మందహాసం చేస్తున్నట్లుంది. విచ్చినమల్లెలు వెదజల్లుతున్నాయి సుగంధ పరిమళాన్ని గాలుల్లోకి. ప్రకృతి శోభని ఎప్పటికీ తిలకిస్తామా? ఎప్పుడీ ప్రకృతిలోని ఆనందాలని అనుభవిస్తామా? అని తొందరపడుతున్నట్లున్నాయి మొగ్గలు. మా అందంచూడండి, మా కెవరుసాటి? మాకేమిపోయి? అని సగర్వంగా నవాలు చేస్తున్న అందాల భామినుల్లా పున్నాయి విచ్చిన పువ్వులు ఆకుల్లో నిటారుగా నిలబడి. అశాశ్వతమైన అందరందాలకి నిలువలనిచ్చి గర్వపడకండి. మేమూ ఒకప్పుడు అట్లా గర్వపడ్డవారమే. కానీ ఇప్పుడు...తుడపింతే. ఎంతటివారి బ్రతుకులైనా నేలకొరగవలసినదే! అని జీవితనశ్వరాన్ని విరహపిస్తున్నట్లుగా ఉన్నాయి ఎండి క్రింద రాలిపోయిన పువ్వులు.

ప్రపంచతోభ పర్శించలేనంత సుందరంగా ఉంది. మామిడిచెట్టు చిగుళ్ళలోనుంచి కుహూ, కుహూ, రాగాలు తీస్తోంది కోయిల. చైత్రపౌర్ణమి, కోయిలపాట, పువ్వుల అందం, జీవానందస్వామి హృదయం బరువెక్కిపోతోంది. ఆయన తెల్లనిగడ్డం వెన్నెలలో మెరుస్తోంది. తలెత్తి పైకిచూచాడు. నిర్మల నీలాకాశంలో చందమామ ఫక్కున నవ్వినట్లుంది. జీవానందస్వామి తలదించుకున్నాడు. గబగబా అడుగులేశాడు. పర్ణశాలముందున్న తటాకం దగ్గరికొచ్చాడు. తటాకంలోకి కలువలు తమవెన్నెలకులనీ విప్పుకొని, చందమామని నిండు హృదయంతో ఆహ్వానిస్తున్నట్లున్నాయి. పైకి తలెత్తి చూచాడు స్వామి. జాబిలి తనతోకూడ పర్ణశాల దగ్గరనుంచి తటాకందాకా వచ్చాడు. చటుక్కున తల దించుకున్నాడు. తటాకంలోని నీళ్ళలో జాబిలి స్పష్టంగా కనబడుతున్నాడు. అక్కడే, ఆ తటాకం ఒడ్డునే పతికిలబడ్డాడు. చైత్రపౌర్ణమి ఎంత చక్కటిరోజు. పండువెన్నెల. కోయిలపాట. జీవానందస్వామి ఎదలో, రొద ప్రారంభమయింది. ఆయన కన్నులలో నీటిబిందువులు నిల్చాయి.

కొన్ని సంవత్సరాలకి పూర్వం అప్పటికి అతని శరీర మింత ముడతలుపడలేదు. అప్పటి కింకా అతని శరీరంలో దారుద్యం తగ్గిపోలేదు. అప్పటి కతని కళ్లు యింత గుంటలు పడలేదు. అప్పటి కతని జీవితంలో యిన్నిసంవత్సరాలు దొర్లిపోలేదు. అప్పటికతని శరీరం యింకా నున్నగాపుండేది. బంగారుచాయతో మెరసిపోతూపుండేది.

అతనిని మొదటినుంచీ దురదృష్టమే వరిస్తూ వచ్చింది. చిన్నప్పుడే తలిదండ్రులు మరణించారు. అతడొక మేనమామ యింట్లో పెరిగాడు. స్వతహా తెలివితేటలున్నప్పటికీ లేవనేవారు. నిజమే కాబోలనుకొనేవా డతను. ఎలాగయితేనేం స్కూలు పైనలనిపించగలిగాడు. తరువాత ఏదో నౌకరికూడ చేశాడు. ఒక్క విషయంమాత్రం అతనికి హాయ

చైత్ర పౌర్ణమి

(4 వ పేజీ తరువాయి)

నుండి" అని ముఖం రెండు చేతులలో కప్పుకుని కూలబెల్లిపోయింది.

ఈవింత సంఘటనకి అతడాశ్చర్యపోయాడు. అతని నోటంట మాటరాలేదు. కొద్ది క్షణాలకితేరుకున్నాడు. ఆ చెట్టుక్రింద ఎవరూలేరు. జ్యోతిర్మయితోపాటు రెండవ ఆమెకూడా వెళ్ళిపోయింది. ఇకచేసేదిలేక అతడు తిరిగి వచ్చాడు.

ఆ రాత్రంతా అతనికేం తోచలేదు. విపరీతమయిన ఆలోచనలతో ఖుర్రవేడెక్కి పోయింది. జ్యోతిర్మయి ఎ గతం అడిగితే చెప్ప లేదేం? ఆమె ఎందుకు విరాగిన్నయింది? విపరీతమైన పరిస్థితులామె నిలా చేశాయా? అయితే పాతిక సంవత్సరాలన్నా నిండనిజ్యోతిర్మయిజీవితంలోనిఆ విషమసంఘటన లేమిటి? ఆమె భూతకాల జీవితంలోని భయంకర పరిస్థితులేమిటి? విపరీతమయిన ఆలోచనలతో ఆ రాత్రంతా అతడు జాగరణచేశాడు.

మర్నాడు చైత్ర పౌర్ణమి. పండువెన్నెల హృదయానికిఆహ్లాదాన్ని కలిగిస్తోంది. ఆనందాలనిరేపుతోంది. తీయనికోర్కెలని మేల్కొలుపుతోంది. ఆశలనికరిగిస్తోంది. విరబూసిన పువ్వులతోచెట్టు అందాలని దిద్దుకుంటున్నాయి. కోయిల పాడుతూనే వుంది. ప్రకృతి అందంగానే వుంది. నక్షత్రంవెన్నెలలో మెరుస్తోంది. అతడా నక్షత్రంగ్గరకొచ్చాడు. పాట వినబడటంలేదు. ఆ ప్రదేశమంతా చిన్నబోయినట్లుంది. ఆ ప్రదేశం ఆహ్లాదాన్ని కలుగచెయ్యటంలేదు. పైగాభయంకూడా కలిగిస్తోంది. హృదయం ఎందుకో అశుభాన్ని పలుకుతోంది. గుండెలు భయంతో కొట్టుకుంటున్నాయి. నెమ్మదిగా ముందుకడుగేశాడు. గేటు తెరచే ఉంది. లోపల కొచ్చాడు. హుమిడిచెట్టు క్రిందామె కనబడలేదు. ఎవ్వరూలేరు. చుట్టూచూచాడు. అంతా మామూలుగానే ఉంది. పువ్వులూ, చెట్లు, తీగలు, అన్నివెన్నెలలో బాగానే ఉన్నాయి. బొట్టులేని అందమైన స్త్రీ ముఖంలా ఉందాప్రదేశం, పిచ్చివానిలా నిలబడ్డాడు. సన్యాసులందరు వెళ్ళిపోయినట్లున్నారు. మాట మాత్రమయిన చెప్పిందికాదేం' అనుకున్నాడు.

అయిదు, పదినిమిషాలు ఉన్నాడు. బరువుగా అడుగువేసికుంటూ నక్షత్రం ఆరుగుడ్గగ్గరకొచ్చాడు. అక్కడపడుకున్న బైరాగి యితడిని చూచి లేచి కూర్చున్నాడు. అత డక్కడికెళ్ళాడు. "వారు లందరూ వెళ్ళిపోయారా"? అన్నాడు.

"మీకు తెలియదా వాళ్ళు ఎప్పుడో వెళ్ళిపోయారు" అన్నాడు.

"అలాగా" అని కాస్సేపాగాడు.

ఆ బైరాగిని అతడు రోజూ చూస్తూనే ఉండేవాడు. బైరాగే అన్నాడు: "మీకుతెలియదా వాళ్ళు వెళ్ళినట్లు" అని.

'తెలియదు' అని యింటి కొచ్చేశాడు.

ఇంటి కొచ్చిందగ్గర్నుంచీ ఏమీతోచలేదు. జ్యోతిర్మయి పాటలే చెవుల్లో గింగురుమంటుండేవి. సాధువుల గుంపు ఎక్కడున్నా వెళ్ళిచూసి వచ్చేవాడు. మళ్ళీ జ్యోతిర్మయి కనబడుతుందేమో అని. కానీ అతని ఆశ ఫలించలేదు.

సరిగా రెండు సంవత్సరాలు గడిచింది. మళ్ళీ సాధువుల గుంపు వచ్చింది. అదే నక్షత్రంలో విడిది చేశారు. అతని కీవిషయం తెల్పింది. అక్కడికెళ్ళాడు. అవును అది జ్యోతిర్మయి గుంపే. ఆ సన్యాసినులలో కొందరి ముఖాలు తనకి గుర్తే. ఒకమ్మాయి మరీజ్ఞాపకం. ఆఖరిరోజున జ్యోతిర్మయి పక్కన ఆమె వుంది. అతనికి వారిలో జ్యోతిర్మయి కనబడలేదు. అతడు మళ్ళీ అక్కడే నిలబడి పరికించాడు. ఎవరూ అతన్ని పలకరించలేదు. ఆఖరి కతడే ధైర్యంచేసి ఆమె నడిగాడు. "జ్యోతిర్మయి ఏది?" అని.

ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అతనికి కంగారెక్కువయింది. మళ్ళీ అడిగాడు. ఆమె వచ్చేసి నుదుటిని ఆపుకొంటూ "జ్యోతిర్మయి మరణించింది". అంది.

అతని తలమీద వెయ్యిపిడుగులు పడినట్లయింది. ప్రపంచం తిరిగిపోతున్నట్లుంది. తను నిలబడలేనంత నీరసపడ్డాడు.

అతడు తన శక్తినంతా కూడదీసుకొని "ఎప్పుడు మరణించింది?" అన్నాడు.

ఆమె కన్నీరుతుడుచుకొని "మీకు తెలియదా జీవానంద్. ఆమెమరణించి రెండు సంవత్సరాలయింది". అంది.

"రెండు సంవత్సరాలా!". అన్నాడు ఆశ్చర్యంగా.

"అవును."

"ఎలా మరణించింది?"

చైత్రపౌర్ణమినాడు సముద్రస్నానాని కెళ్ళాం. అందులో మునిగిపోయి చనిపోయింది." అంది.

అత డింక మాట్లాడలేక పోయాడు. నెమ్మదిగా బరువుగా అడుగులేసుకుంటూ వచ్చేశాడు.

తరువాత అతని కీ జీవితం మీద విరక్తి కలిగింది. ఇలా జీవిస్తున్నాడు పర్ణశాలనుకొని, తోటపెంచుకొని.

జీవానంద స్వామి కళ్ళుచమర్చాయి. తటాకంలోని చందమామ ఉయ్యాల లూగుతున్నాడు నీటి అలలలో. జీవానంద్ జీవితంలో అరవై సంవత్సరాలు దొర్లాయి. ఈ సంఘటన జరిగిందగ్గర్నుంచీ అతని కీగాఢ ప్రతి చైత్రపౌర్ణమినాడు గుర్తొస్తుంది. అతని హృదయం బరువెక్కిపోతుంది. అతని సందేహాలు మాత్రం అలానే ఉండిపోయాయి. జ్యోతిర్మయి ఎందుకు విరాగిని అయింది. ఆమె భూతకాల జీవితంలోని భయంకర సంఘటన లేమిటి? ఈ సందేహాలకి సమాధానా లెక్కడ దొరుకుతాయి?

చందమామ జాలిగా వెళ్ళిపోతున్నాడు. చైత్రపౌర్ణమి, నెమ్మదిగా, బరువుగా, అతని హృదయంలో తుపానులేపుతూ వెళ్ళిపోతోంది... జీవానందస్వామి కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి. తెల్లటిగడ్డం మీద నీటి బిందువులు మెరుస్తున్నాయి.

మితిమీరిన వేగంతో కారుల నడక

దాదాపు 200 కు పైగా డ్రైవర్లపై ప్రాసిక్యూషన్

హైదరాబాద్, సెప్టెంబర్ :— 19:

నగరంలోని కొన్ని ప్రాంతాలలో నిర్మించబడిన గరిష్ఠ పరిమితిని దాటి వేగంగా నడిపే కార్లు మొదలగు వాటిని పట్టుకోటానికి ట్రాఫిక్ పోలీసులు ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు.

ఈ వారంలో, కార్ల వేగ పరిమితి నిబంధనలు ఉల్లంఘించినందుకు రెండువందల డ్రైవర్లకు పైగా పోలీసులు ప్రాసిక్యూట్ చేశారు. వీరిలో ఒక డజను మంది లోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ డ్రైవర్లుకూడా ఉన్నారు.

లండన్, సెప్టెంబర్ : 19

మంగళవారంనాడు ప్రారంభ్ కానున్న కామన్‌వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనేనిమిత్తం భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడకు వచ్చారు.

లండన్‌లోవుండే తొమ్మిది రోజులలోనూ దేశాయ్ పెక్కుమంది బ్రిటీష్ నాయకుల్ని కల్సుకుంటారు. సోమవారం ఆయన బ్రిటీష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్, కామన్‌వెల్త్ సంబంధాల కార్యదర్శి లార్డ్ హోమ్‌లను కల్సుకుంటారు.



రాజమండ్రి రైల్వేబ్రిడ్జివద్ద గోదావరి వరద ఉధృతాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు. ఆకాశమార్గాననుండి తిలకించినప్పుడు హృదయవిదారకమైన ఈ దృశ్యం కనిపించింది.

ధవళేశ్వరంలో ఈ నెల 16 న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వరదబాధా నివారణ పనులను పరిశీలించినప్పటి దృశ్యం.

చావలి బంగారమ్మ కవిత

(3 వ పేజీ తరువాయి)

అందాలు తానె చూచింది
నీటిలో
చందాలు తానె చెప్పింది
నాతోటి
ఒడ్డున్న మందార వంగి బొట్టెట్టుకొని
అందాలు తానె చూచింది.
సొగసెల్ల చూచెను సొమ్మసిలిపోయేను
చెట్లంటి పొమురె చెరువెల్ల పాకేయ
అందాలు తానె చూచింది .....
అప్పుడే ఆకాశ మడలిపోయింది
గజగజావణకి తా గట్లపై కొరిగింది
సూర్యుడే చెట్టెక్కి చూడ భయపడ్డాడు
అందాలు తానె చూచింది
జుట్టెల్ల విరియబోసింది
మందార బొట్టిట్టే చెదరిరాలింది
గట్ల గుండెలుకలగ మెట కన్నులుచెదర
వంగున్న మందార వంగియేయుండి ఆ
అందాలు తానే చూచింది .....

ఎంతగొప్ప వ్యక్తిత్వం వచ్చిందీ మందారానికీ, కాదూ? ఒకపద్దానుగ ఏళ్ళబాలలా కనిపించడము లేదూ మందారకన్య? అందుచేతనే అంటారు కవయిత్రి:

అందాలు తానే చూచింది
నాతోటి
మందార మాటలాడింది ....అని.

సర్వచేతనావిచేతనవస్తుసముదాయాన్ని ఏకంచేయగల ప్రతిభ వున్నది ఇట్టి కవితలో !!

ప్రపంచాన్ని శాసింపగల దర్పతఉన్నది కవికి, అన్నాడు షెల్లీ ఏనాడో. అందుచేతనే కవయిత్రి బంగారమ్మ సమకాలిక సాంఘిక మూఢవిశ్వాసాన్ని నిర్దాక్షిణ్యంగా విమర్శించకలుగుతారు. స్వతహాగా ప్రాచీన సాంప్రదాయమంటే ఎంతోగౌరవమున్నా పతం పేరట ప్రబలిన మూఢవిశ్వాసాన్ని సహింపలేరు ఆమె. ఆ రోజులలో దేశమంతటా ఒక ఉప్పెనలా ప్రబలిన ఇన్‌ఫ్లూయంజా రోజులలో ప్రజలు భీతావహులై పోయి కనపడ్డ రాతికీ, రప్పకీ మొక్కుకోవడం మొదలు పెట్టారు. ఆ విధంగా చెలసింది వుంతలో ముసలమ్మ. కాని, ఊహాతీతమైన ఈశ్వరస్వరూపానికి చెందవలసిన ఆపూజా, 'ఆరాధనా రోడ్డుప్రక్కనవున్న మైలురాయికి జరుగుతుండటముచూచి పట్టరానికోపంతో అంటారు ఆమె !

హద్దుకొరకు అంకెకొరకు
కాలిబాడి తుడుచుకొరకు
దూరములను తెలుపుకొరకు
పాతినట్టి మైలురాయి
నేటి దేవతాయెనే
ప్రజలకు మతిపాయెనే! .....అని.

"వుంతలో ముసలమ్మ' అనే ఈ పద్యం నడక తీరున్నూ గమనింప తగినది. చెప్పతగిన అనుభవానికి అనుగుణమైన ఉద్రేకమున్నది ఆ నడకలో.

చదివినకొలదీ లుంటా ఇంకా స్ఫురిస్తూ వుంటాయి బంగారమ్మ కవితలో చక్కని పొందికగల మాటలు! 'గాలి ఉయ్యాలలై కదలుచుండెడి మబ్బు', 'వా గుండెలోపల బడి వలిగిపోయినవాసు:' 'మల్లెపూవుల తావి మనసెల్ల నిండు", "తన గుండెలోన నేను తలదాచుకొన్నట్టి" "భావాలె పూవులై పరిమళించెడు దండ", "చిన్ని చిన్ని పాదాలచిరుత గజ్జెల మ్రోత", "అలసిపోయిన గుండె"—ఇటువంటివి ఎన్నో !!

గొప్ప గొప్ప భావాలను భావింపగలిగే భావనాబలము ఉండాలి కవికి. చిత్రవిచిత్రమైన ఊహలను ఊహింపగల ఊహాశక్తి ఉండాలి కవికి. బహురూపమైన అందాన్ని అనుభవింపగల ఆర్తత ఉండాలి కవికి. ఈ భావాలనూ, ఈ ఊహలనూ, ఈ ఆనందానుభూతినీ లోకంలో అందరితోనూ పంచుకోవాలి అనే విపరీత ఆసక్తి ఉండాలి కవికి. తన కవితాదృష్టిద్వారా తాను పొందిన తన్మయత్వాన్ని తన వాక్కుద్వారా ఇతరులన్నూ పొందకలిగారంటే ధన్యజీవికూడా కవి! కవికులమున పుట్టినందువల్ల చావలి బంగారమ్మ జన్మ సార్థకమైంది. ఇంత చక్కని కావ్యసంపద మనకు చేజార్చుటమువల్ల, ఇంతటి అపురూపమైన కవితానుభూతిని మనతో పంచుకోవటమువల్ల ఈ 'కాంచన విపంచి' కావ్యాన్ని ఇంత చక్కగా ప్రచురించి ఎంతో లోకకావ్యాదానికి తోడ్పడ్డ సుస్నాత్ పరిషత్‌వారు మిక్కిలి ప్రశంసనీయులు.

"కాంచన విపంచి' అటుంచి ఇటు పడక కుర్చీలో విశ్రమించినా, కొన్ని సున్నరాలు మన స్పృలో అలా అస్యాయంగా పలకరిస్తూనే ఉంటాయి.

భావాలె పూవులై
పరిమళించెడు దండ
పతి కంటనీరు నిడు
తరి నల్లె చూడగా
ఒకరి బో మ్మొకరిదై
కనులలో కరగిపో
మరలి రాలేనిదై
తెలియజెప్పగలేని
తేజస్సు లల్లేను
పాల్గాగు బిడ్డలే
పలుకులో తీపెల్లె !

"పాల్గాగు బిడ్డలే పలుకు !" ఎంత తియ్యగా ఉన్నది !!

—ఆచంట జానకిరామ్

శ్రీ ఓ. పుల్లారెడ్డి హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్, సెప్టెంబరు 19:—

యూనియన్ రక్షణ మంత్రిత్వశాఖ సెక్రటరీ శ్రీ ఓ. పుల్లారెడ్డి నిన్న హైదరాబాద్‌కు వచ్చారు. విమానాశ్రయంలో బ్రిగేడర్ శ్రీ జి. ఎస్. బాల్, తదితర అధికారులు, సిటీ పోలీసుకమీషనర్ శ్రీ కల్యాణరావు స్వాగతమిచ్చారు.

శ్రీ పుల్లారెడ్డి బ్యాచ్‌మండి వెల్బేలోగా సికింద్రాబాద్‌లోని సైనిక సంస్థలను సందర్శిస్తారు

కథక చక్రవర్తి

(3 వ పేజీ తరువాయి)

సమాధానం చెబుతూ శరత్‌బాబు తన్నుగూర్చి కొన్ని వివరాలు తెలియజేశాడు. వీటినిబట్టి శరత్‌చంద్రుడు ఎటువంటి స్థితిలో దున్నట్టీ గ్రహించవచ్చును.

"మిత్రమా!

నన్నుగూర్చి కొన్ని వివరాలు తెలియజేయుమని వ్రాశావు. అవి యీదిగువ తెలియ జేస్తున్నాను. (1) నేను ప్రస్తుతం రంగూన్ పట్టణానికి 'శివారు'లో, ఒకచిన్నింటిలో ఉంటున్నాను. ఇది ఒక పైదానంలో నదీతీరంలో ఉన్నది.

(2) నేను ఉద్యోగం చేస్తున్నాను. జీతం నెలకి రు. 90 లు. బత్తెము రు 10 లు. ఒక చిన్న దుకాణంకూడ పెట్టాను. ఎలాగో కాలక్షేపం చేస్తున్నాను. ఇంతకుమించి యింక యేరాబడి లేదు.

(3) గుండెజబ్బుతో బాధపడుతున్నాను. ఒకోసారి పెద్దపోటు వచ్చి నిలిచిపోతుంది.

. నేను చాలా చదివాను కాని వ్రాసింది తక్కువే. గడచినవుదేండ్లలోనూ శరీరశాస్త్రము, ఔషధ శాస్త్రము, మనోవిజ్ఞానమూ, చరిత్ర పైమ్నూ కొంత చదివాను.

(5). అగ్నిప్రమాదంచేత నా సమస్తమూ నాశనం అయిపోయాయి. అందులో నేనువ్రాసిన పుస్తకాల ప్రతులు కూడ వున్నవి. 'చరిత్రహీన' అనే నవల (500 పుటలు) 'స్త్రీ చరిత్ర' అనే 500 పుటల పుస్తకం ఇవి పూర్తిగా పోయాయి. మళ్ళీ వ్రాయడానికి వీలుకాలేదు.

మరొకమాట. నాకు గుండె జబ్బు వచ్చినదని తెలియగానే చదవడం మానివేసి ఆయిల్ పెయింటింగ్ మొదలు పెట్టాను. కొన్ని బొమ్మలు వేశాను. అవికూడ తగులబడిపోయాయి. బొమ్మలువేసే సామగ్రి మాత్రం మిగిలింది.

ఇది నాస్థితి. ఇపుడు నన్ను ఏమి చేయమంటావు. నవలలా, చరిత్రా, చిత్రలేఖనమా? ఏది చేపట్టను?" అని శరత్ వ్రాశాడు.

దీనినిబట్టిసాహిత్యరంగంలో నుండి పూర్తిగా నిష్క్రమించదలచిన శరత్‌చంద్రుడు రెండు సంవత్సరాలుకూడ గడవకుండా వంగ సాహిత్యంలో విప్లవం తెచ్చిన క్రాంతికారు డయ్యాడు.

"చరిత్రహీనులు" త్రిప్పి పంపించివేసినా, "భారతవర్ష్" పత్రిక వారు శరత్‌చంద్రుని యింకే నవలయినా వ్రాయవలసిందని కోరారు. వంద రూపాయలు నెలజీతంమీద కలకత్తా పిలిపించి, రు 300లు దారిఖర్చులు పంపించారు. దానితో శరత్ చంద్రుడు కలకత్తా వచ్చివేసి, భారత్‌వర్ష్ పత్రికలోనే తన రచనలలో ఎక్కువ భాగం ప్రకటించాడు.

ఆరోజుల్లో 'భారత్‌వర్ష్' పత్రికకు పోటీగా రామానందచటర్జీ సంపాదకత్వంక్రింద 'ప్రవాసి' పత్రిక వచ్చేది. అది చాల ఉన్నతశ్రేణి సాహిత్య పత్రిక. దానిలో తరచు రవీంద్రుని రచనలూ, వాటిని గూర్చిన ప్రశంసలూ పడుతూ ఉండేవి.

రవీంద్రుని రచనలమీద విమర్శలు "భారతవర్ష్" లో అచ్చువడేవి. ఈ రెండు పత్రికలకు పోటీ ఒకటి బయలుదేరింది. ఈ పోటీలో శరత్ రచనలు, రవీంద్రుని రచనలకంటె తక్కువ రకానివని కొందరు ప్రచారం చేసేవారు. శరత్ రచనలు రవీంద్ర రచనలకంటె ఉత్కృష్టమైనవని కొందరనేవారు. ఈ విధమైన స్పర్థలో శరత్ చంద్రుడు రవీంద్రుని విమర్శచేయడం, రవీంద్రుడు శరత్‌చంద్రుని విమర్శ చేయడం జరిగింది. రామరాసు, రవీంద్రుడు శరత్‌చంద్రుడంటే కొంచెం అలక్ష్యంగా చూచేవాడట. ఈ విమర్శ ప్రతివిమర్శలు తాత్కాలికంగా వచ్చి అంతరించిపోయాయి. తరువాత ఒకరి విలువను ఒకరు గుర్తించి పరస్పర ప్రశంసలు చేసుకొన్నారు.

శరత్‌చంద్రుని నవతి జన్మదినోత్సవము నాడు రవీంద్రుడు ప్రత్యేకలేఖ వ్రాసూ శరత్‌చంద్రుని ప్రతిభను ఉగ్గడించాడు. అలాగే ఒక విమర్శకుడు, శరత్‌బాబును సమీపించి, 'అయ్యా! మీరు వ్రాస్తే మాకందరికీ బోధపడుతుంది, రవిబాబు వ్రాస్తే ఎవరికీ బోధపడదేమిటి అని అడిగాడట.' దానికి శరత్ సమాధానం: "నేను మీవంటి వారికోసం వ్రాస్తాను. రవీంద్రుడు మావంటివాళ్ళకోసం వ్రాస్తాడు" అని శరత్ జబాబు చెప్పాడట. రవీంద్రునియెడ శరత్‌బాబుకి అంత గౌరవం!

రవీంద్రుడు, శరత్‌చంద్రుడు వంగాకాశంలో ఎల్లప్పుడూ ప్రకాశించే రవిచంద్రులు. ఎవరి జ్యోతిష్ప్రభను వారిది, ఎవరి విద్యుత్ ప్రతిభ వారిది.

శరత్‌చంద్రుని రచనలలో విశేషము ఆతని నిరాడంబర నిష్ఠుర పద్ధతి. ఉన్నదున్నట్లు స్వభావ సిద్ధముగా మలచుటలో ఆతనిది అందెవేసిన చేయి. అతడు సృష్టిచేసిన పాత్రలు దిన దినము మనకు ఎదురు పడకపోవచ్చు. దూర తీరాలలో ఉన్నప్పటికీ అటువంటి వారుండటానికి అవకాశమున్నట్లు చిత్రిస్తాడు. శరత్‌బాబు ఒక అపూర్వకథక చక్రవర్తి. ఆతని కథలలో ప్రత్యక్షమయ్యే పాత్రలు విచిత్ర వ్యక్తులు కాని విశిష్ట చరిత్రులు. చరిత్రహీనులుగా కనిపించినా చరిత్ర సృష్టి చేసుకున్నవారు. అందుకే వారందరూ మనకు ఎంతో అప్తులుగా గోచరిస్తూ ఉంటారు. రాజ్యలక్ష్మి, అన్నద, శుభద, చంద్రముఖి, కిరణ్మయి, యీ స్త్రీ లందరూ సంఘ దృష్టిలో పతితలు, భ్రష్టలు. అయితే వారికాగతి కలిగినందుకు సిగ్గుపడరు, విచారించరు. వారుచేసిన అకార్యములు, కావించిన దుశ్చర్యలూ వారిమీద మనకు క్రోధం తెప్పించడానికి బదులు వారిమీద మనకు జాలికలిగిస్తాయి. వారియందరివెనుక, యీ కళంకిని స్త్రీలను మహోసాధ్వులుగా చిత్రించిన ఒక యోగివుంగవుని తపస్సు కనిపిస్తుంది. వారందరు మనకు అప్తులుగా, అంతరంగిక బంధువులుగా గోచరిస్తారు. శరత్‌చంద్రుడు ఎప్పుడు పుట్టినా, ఎక్కడ పుట్టినా, సాహిత్య ప్రపంచంలో చిరకాలమూ తన చల్లని వెన్నెలలు వెదజల్లే చారుచంద్రుడు. అతనికి పుట్టుకలు లేవు, చావులునులేవు. ఆతని కథలలోని పాత్రలలో నిరంతరమూ జీవిస్తూ ఉంటాడు.

న్యూయార్కు, సెప్టెంబరు 14:—

లావోస్ కమ్యూనిస్టుల లక్రమణలోపిపోతే, ఆ దేశానికి మాకూ మధ్య రక్షణలేని సరిహద్దు 1600 మైళ్ళ పొడవున వుండటం చేత తాయిలెండుకు అది గొప్ప సమస్య కాగలదని తాయిలెండు విదేశాంగమంత్రి ఇవ్వాళ ఇక్కడ అన్నారు.

సర్వోదయ పాత్రలు

పిల్లలకు గవర్నర్ పంపిణీ

హైదరాబాద్, సెప్టెంబరు 18 :—

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడు నూటఒకటి సర్వోదయ మృణ్మయ పాత్రలను బాల సర్వోదయ మహోత్సవభో నూటఒక్కమంది పిల్లలకు పంచిపెట్టారు.

ఆ పిల్లలు ఈ పాత్రలను తమ ఇళ్లలో ఉంచుకొని, రోజూ దానిలో ఒక గుప్పెడు బియ్యమో, లభోరధాన్యాలో వేస్తారు.

పిల్లలలో సేవాశక్తి, ప్రేమ, వాత్సల్యాలు కలుగజేయటానికి ఈ పద్ధతి మంచిదేనని గవర్నర్ ప్రస్తుతించారు.

వినోబాజీ భూదానోద్యమానికి తాపసగిన హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ ప్రజలను అభినందించారు.

ప్రారంభంలో వీడేళ్ళపిల్లవాడు శ్రీ దాచిపల్లి లక్ష్మీనరసింహరావు గవర్నరుకు స్వాగతమిచ్చారు.

సర్వోదయసమితి సెక్రటరీ శ్రీ సి. వి. వారి ఉద్యమాన్ని గురించి చెప్పారు.

భూకమతాల బిల్లు సెలెక్టు కమిటీ

పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, సెప్టెంబరు 18 :—

ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితుల బిల్లు జాయింటు సెలెక్టు కమిటీ ఈ క్రింద సూచించిన తేదీలలో ఆ యా ప్రదేశాలలో సమావేశమయి, సాక్ష్యాలను, విజ్ఞప్తులను సేకరిస్తుంది.

గుంటూరు 22–10–59; కర్నూలు 24–10–59; వరంగల్ 27–10–59; నిజామాబాద్ 29–10–59; సమావేశాలు కలెక్టర్ ఆఫీసులో ఉదయం 9 నుండి 12–30 వరకు, మధ్యాహ్నం 2–30 నుండి 5 గంటల వరకూ జరుపుతారు.

కమిటీకి సాక్ష్యాలు ఇవ్వదలచినవారూ, విజ్ఞప్తులు సమర్పించదలచినవారూ స్వయంగా కలుసుకొని అలా చేయవచ్చు.

హైదరాబాద్, సెప్టెంబరు 19:—

తెలంగాణా స్థానికసంస్థల నియోజకవర్గాల నుండి ఉస్మా యా విశ్వవిద్యాలయ సెనేట్‌కు యీ క్రింది కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికైనట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నేడు ప్రకటించింది.

శ్రీ హీరాలాల్ మోరియా (ఖమ్మం) శ్రీ యం. బాగారెడ్డి, యం. యల్. ఏ (మెదక్) శ్రీ రఘునాథ్ రావ (కరీంనగర్) శ్రీ ఇబ్రహీం అన్సారీ (మహబూబ్‌నగర్) శ్రీ కె. గోపాలరావు (వరంగల్) శ్రీ వీరమల్లప్ప (హైదరాబాద్ జిల్లా) శ్రీ లక్ష్మీకాంతరావు (అదిలాబాద్) శ్రీ కోదాటి నారాయణరావు (నల్గొండ)

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబరు 19:—

నేటి అధికార క్లోజింగ్ రేట్లు:

అముదాలు–సెప్టెంబరు కంట్రాక్టు

హోపెనింగ్	రు 144·00
క్లోజింగ్	రు 143·75

వేరుసెనగగూనె–డిసెంబరుకంట్రాక్టు

హోపెనింగ్	రు 15·84
క్లోజింగ్	రు 15·80

ఈ క్రింది రేటు రేట్లు

అముదాలు రెడీ	64.50
అముదాలనూనె రెడీ	14.25
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	65.00
వేరుసెనగ రెడీ (బోల్డు)	62.00
వేరుసెనగ రెడీ (ముద్దాలు)	63.50
వేరుసెనగ నూనె రెడీ	17.56
వేరుసెనగ పిట్టు	23.00
అవిసి విత్తనాలు	52.00
ప్రత్తి విత్తనాలు	43.25
,, (అక్కిమ)	39.00

హైదరాబాద్ ధాన్యం ధరలు

సన్న బియ్యం	72.00 నుండి 78.00
ముతక బియ్యం	65.00 నుండి 66.00
19 నెం బియ్యం	65.00 నుండి 66.50
అక్కుళ్ళు బియ్యం	64.50 నుండి 65.75
గోధుమ (బర్రీ)	83.50 నుండి 87.00
గోధుమ (సర్బాతి)	89.00 నుండి 98.00
జోవార్ (గుండు)	48.50 నుండి 51.50
డిటో (బద్ద)	42.50 నుండి 44.00
పెసరపప్పు	45–6–0
కందిపప్పు (చిన్నది)	49.00 నుండి 52.00
కందిపప్పు (పెద్దది)	58.00 నుండి 66.00
మినపపప్పు	48.00 నుండి 53.00
పెసగలు (ఆంధ్ర)	43.00
,, (పంజాబ్)	42.00

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, సెప్టెంబరు 19:—

	రూ. నా పై
బంగారం మూసా	120.50
సావరిన్	80.25
వెండి 100 తు.	200.00
వెండి 1 తు.	2.06
బియ్యం: అక్కుళ్ళు	65.00 నుండి 66.00
సన్న బియ్యం	68 నుండి 69.00
24వ నెంబరు	74.00 నుండి 75.00
12 నెంబరు	66 నుండి 67.00
కుసుమ	65.00 నుండి 66.00

మలయాళీ సమాజం

హైదరాబాద్, సెప్టెంబర్ 18:—

సికింద్రాబాద్ మలయాళీ సమాజం "కీ" బాలికా ఉన్నత పాఠశాలలో జీనస్ పండుగను వైభవంగా చేసుకుంది. ఈ సందర్భంలో చక్కని కార్యక్రమం నిర్వహించబడింది.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, సెప్టెంబర్ 19—

సావరిన్ (చిల్లర ధర)	80–0–0
ఎస్.ఎం.బంగారం రెడీ (తులం)	122–14–0
మూసా బంగారం రెడీ (తులం)	121–2–0
వెండి కడ్డీ రెడీ (100తులాలు)	206–0–0
,, చిల్లర ధర (తులం)	2–1–6
వేరుసెనగ (531 పౌండులకాంటీ)	
మేలురకం	207.00 నుండి 208.00
మధ్యరకం	202.00 నుండి 203.00
వేరుసెనగనూనె	
పండార (బస్తా) (500 పౌండ్ల కాంటీ) రెడీ	378.00
సౌరాష్ట్రకోట	113.00
పోర్టెనోవో	113.00
ఉయ్యూరు	113.00
వేరుసెనగ పిట్టు (160 పౌండ్ల బస్తా)	27.00

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, సెప్టెంబరు 19:—

వెండి	202–7–0
బంగారం	120–13–0
సావరిన్	78–2–0

తాడేపల్లిగూడెం మార్కెట్

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 19:—

ధాన్యం 166 పౌండులు బస్తా ధరలు	
అక్కుళ్ళు	27–12–0
గరికి	28–0–0
దాళ్వా గరికి	24–12–0
,, కిచిడి	29–0–0
కిచిడి	31–4–0
ఎస్. కె. కె.	29–0–0
బంగారు తీగలు	38–8–0
బుడమ	24–8–0
బియ్యం 164 పౌండులు	
అక్కుళ్ళు	43–0–0
గరికి	42–0–0
కిచిడి	47–0–0
ఎగుమతి ధరలు (164 పౌండులు)	
అక్కుళ్ళు బియ్యం	44–0–0
ఉప్పుడుబియ్యం(అక్కుళ్ళు)	42–12–0
గరికి	30–8–0
వేరుసెనగనూనె(మణుగు)	18–12–0
,, పిట్టు బస్తా	24–0–0
,, విత్తనాలు బస్తా	60–0–0
వేరుసెనగకాయలు బస్తా	22–0–0

సికింద్రాబాద్ బులియన్ మార్కెట్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 19—

వెండి (బిహెచ్‌డి)	
హోపెనింగ్	202–6–0
క్లోజింగ్	202–8–0
బంగారం (బిహెచ్‌డి)	
హోపెనింగ్	121–4–0
క్లోజింగ్	121–8–0



అమిత ఆకర్షణ కోసం...
HIMALAYA BOUQUET SNOW
హిమాలయా బుకే సౌందర్య సాధనలు
చల్లని, పరిమళమైన హిమాలయా బుకే స్నో మీ చర్మమును మృదువుగాను, మనుపుగాను వుంచును.
పట్టువంటి మృదువైన హిమాలయా బుకే టాయ్‌లెట్ పౌడర్ మీ చర్మముయొక్క సహజ సౌందర్యమును హెచ్చించును.
హిమాలయా బుకే స్నో మరియు టాయ్‌లెట్ పౌడర్
Himalaya Bouqu